RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 312 | పేజీలు : 6 | వెల: రూ : 2 | బుధవారం , 3- ఏప్రిల్ 2024


# లోక్‌సభ ఎన్నికలు..

## 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్



లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మరో 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఐదు స్థానాలు, బిహార్‌లో మూడు, ఒడిశాలో ఎనిమిది స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి అభ్యర్థులను ఎంపిక చేసింది. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగనున్నారు. కాకినాడ నుంచి ఎంఎం పల్లంరాజు, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు, బాపట్ల (ఎస్సీ) జేడీ సలీం, కర్నూల్ రాంపుల్లయ్య యాదవ్ పోటీ చేయనున్నారు. బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి మహ్మద్ జావేద్, కతిహార్ నుంచి తాఖీద్ అన్వర్, భాగల్పూర్ అజీత్ శర్మకు టికెట్ల కేటాయించింది. ఒడిశాలోని భార్గర్ నుంచి సంజయ్ బోయి, సుందర్‌గఢ్ జనార్దన్ దేహురి, బోలంగిర్ మనోజ్ మిశ్రా, కలహండి ద్రౌపది మార్ఝి, నబరంగ్‌పూర్ భుజ్‌బల్ మార్ఝి, కంధమల్ అమీర్ చాంద్ నాయక్, బెర్హంపూర్ రష్మీ రంజన్ పట్నాయక్‌కు కేటాయించగా.. బెంగాల్‌లోని డార్జిలింగ్ సీటును మానుషి తమంగ్‌ను కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేకే వేణుగోపాల్ జాబితాను విడుదల చేశారు. ఇక నిన్న తెలంగాణలోని వరంగల్, మహారాష్ట్రలోని అకోలా నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.

general elections to the Lok Sabha

| Sl. No. | States | No & Names of Constituencies | | Selected Candidates |
|---|---|---|---|---|
| 1 | Andhra Pradesh | 6 | KAKINADA | M.M. Pallam Raju |
| 2 | Andhra Pradesh | 8 | RAJAHMUNDRY | Gidugu Rudra Raju |
| 3 | Andhra Pradesh | 15 | BAPATLA - SC | J.D. Seelam |
| 4 | Andhra Pradesh | 18 | KURNOOL | PG Rampullaiah Yadav |
| 5 | Andhra Pradesh | 21 | KADAPA | Smt. Y.S. Sharmila Reddy |
| 6 | Bihar | 10 | KISHANGANJ | Mohammad Jawed |
| 7 | Bihar | 11 | KATIHAR | Tariq Anwar |
| 8 | Bihar | 26 | BHAGALPUR | Ajeet Sharma |
| 9 | Odisha | 1 | BARGARH - ST | Sanjay Bhoi |
| 10 | Odisha | 2 | SUNDARGARH - ST | Janardan Dehury |
| 11 | Odisha | 10 | BOLANGIR | Manoj Mishra |
| 12 | Odisha | 11 | KALAHANDI | Smt. Draupadi Majhi |
| 13 | Odisha | 12 | NABARANGPUR - ST | Bhujabal Majhi |
| 14 | Odisha | 13 | KANDHAMAL | Amir Chand Nayak |
| 15 | Odisha | 20 | BERHAMPUR | Rashmi Ranjan Patnaik |
| 16 | Odisha | 21 | KORAPUT - ST | Saptagiri Sankar Ulaka |
| 17 | West Bengal | 4 | DARJEELING | Dr. Munish Tamang |

For favour of Publication.

All India Congress Committee, 24, Akbar Road, New Delhi

(K.C. VENUGOPAL)
General Secretary, AICC
2nd April, 2024

## డబుల్ సెంచరీ కొట్టేందుకు

# మేమంతా సిద్ధం

## :జగన్ కీలక వ్యాఖ్యలు




వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీలో ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. టీడీపీ–జనసేన–బీజేపీ ప్రజాగళం పేరుతో జనాల్లోకి వెళ్లగా, ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మేమంతా సిద్ధం పేరుతో ఎన్నికల రణరంగంలో దూసుకుపోతున్నారు. గత నెల 27న మొదలైన జగన్ బస్సు యాత్రకు జనం నీరాజనం పలుకుతున్నారు. యాత్రలో భాగంగా సీఎం జగన్ ఇవాళ్ల చిత్తూరు జిల్లా మదనపల్లెలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఛలోక్తులతో, పంచులతో, ప్రాసాలతో కూటమిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఒంటరిగా పోటీ చేసే ధైర్యం ప్రతిపక్షాలకు లేదని, అధికారం కోసం తోడేళ్ల గుంపులా వస్తున్నారని జగన్ మండిపడ్డారు. జెండాలు జతకట్టడమే వారి పని అయితే, ప్రజల గుండెల్లో గుడి కట్టడమే నా పని అంటూ కూటమినుద్దేశించి సీఎం జగన్ అన్నారు. ఒక్కడిపై ఇంత మంది దాడి చేస్తున్నారని, చంద్రబాబు, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్ కలిసి..నన్ను ఓడించడానికి ఏకమవుతున్నారని, ఇదంతా ఏపీ ప్రజలు గమనిస్తున్నారని సీఎం అన్నారు.విశ్వసనీయత లేని కూటమి నిలబడుతుందా అని జగన్ ప్రశ్నిస్తూ.. 99 మార్కులు వచ్చిన విద్యార్థి పరీక్షలకు భయపడతాడా అంటూ తనదైన స్టైల్ లో ప్రతిపక్షాలపై సెటైర్లు వేశారు. 99శాతం వాగ్దానాలు నెరవేర్చిన మన విశ్వసనీయత ముందు..10 శాతం వాగ్దానాలు నెరవేర్చని చంద్రబాబు నిలబడగలరా అంటూ ఏపీ ప్రజలను ప్రశ్నించారు. డబుల్ సెంచరీ కొట్టేందుకు అంతా సిద్ధమా అంటూనే 175 అసెంబ్లీ, 25 ఎంపీ సీట్లు గెలవాలని అని సిద్ధం సభ వేదికగా జగన్ ఏపీ ప్రజలను వేడుకున్నారు.

## లిక్కర్ స్కాంపై బీజేపీ కార్యాలయంలో కట్టుకథ అల్లారు : ఆప్ ప్రతినిధి ప్రియాంక కక్కర్




న్యూఢిల్లీ : ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రియాంక కక్కర్ స్పందించారు. సంజయ్ సింగ్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో స్వేచ్ఛగా పాల్గొనవచ్చని సర్వోన్నత న్యాయ–స్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ పేర్కొనడాన్ని ప్రియాంక స్వాగతించారు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇది కీలక పరిణామంగా చెబుతున్నారు. ఈరోజు దేవుడు తమవైపు ఉన్నాడని, భజరంగ్ బళి తమవైపు ఉన్నారని, సత్యం గెలిచిందని ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తాము మొదటి నుంచి ఇదే చెబుతున్నామని, ఈ కేసు మొత్తం బూటకమని, బీజేపీ కార్యాలయంలో ఈ కేసుపై కట్టుకథ అల్లారని ఆమె అన్నారు.మరో 500 సార్లు దాడులు చేసినా ఒక్క పైసా కూడా స్వాధీనం చేసుకోలేరని స్పష్టం చేశారు. విచారణలో డబ్బు పట్టుబడనప్పుడు ఆయనను ఎందుకు కస్టడీలో ఉంచాలని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించిందని ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు.

## ఏపీ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా రిలీజ్..

### కడప లోక్ సభ బరిలో షర్మిల!



కడప కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. అంతేకాక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఏ స్థానాల నుంచి పోటీ చేస్తుంది అనే దానిపై కూడా క్లారిటీ ఇచ్చారు 114 మంది అసెంబ్లీ నియోజకవర్గ జాబితాను అలానే ఐదు పార్లమెంటరీ అభ్యర్థుల జాబితాను షర్మిల విడుదల చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల జాబితాను ప్రకటించామని ముఖ్యంగా కడప ఎంపీ అభ్యర్థిగా తాను ఎందుకు పోటీ చేస్తున్నాను షర్మిల స్పష్టంగా తెలియజేశారు నిన్నటి వరకు షర్మిల పోటీపై కొంత స్పష్టత లేనప్పటికీ ఈరోజు షర్మిల పోటీపై క్లారిటీ వచ్చింది తాను కడప ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానని పోటీ చేయడానికి కూడా బలమైన కారణమే ఉందని షర్మిల స్పష్టం చేసింది. అవినాష్ రెడ్డికి మళ్ళీ టికెట్ ఇచ్చినందుకే తాను ఎన్నికల బరిలో దిగుతున్నానని హత్యా రాజకీయాలకు పాల్పడే వ్యక్తికి జగనన్న మళ్లీ సీటు కేటాయించడంపై నేను సహించలేకపోతున్నానని అందుకే కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని షర్మిల అన్నారు.దివంగత వైఎస్ వివేకానంద రెడ్డి చివరి కోరిక నేను ఎంపీగా పోటీ చేయడమేనని ఆరోజు వివేకానంద రెడ్డి చిన్నాన్న నన్ను ఎందుకు అంత గట్టిగా ఫోర్స్ చేశారు ఇప్పుడు అర్థమైందని, అందుకే ఆయన చివరి కోరిక నెరవేర్చడం కోసమే నేను కడప ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నానని షర్మిల అన్నారు. మా కుటుంబంలో చీలికలు వస్తాయని తెలిసిన తప్పనిసరి పరిస్థితుల్లో చీలికలు వచ్చిన పోటీకి సిద్ధపడ్డానని ఆ చీలికల పర్యవసానం ఎలా ఉంటుందో ఎన్నికలే తేల్చాలని కూడా షర్మిల అన్నారు. మొత్తం మీద నిన్న మొన్నటి వరకు షర్మిల పోటీపై ఉన్న సస్పెన్స్ అంతా తీరిపోయిందని ఇక వైఎస్ వర్సెస్ ఉంటుందని స్థానిక ప్రజానికం లో కొత్త చర్చ మొదలైంది వైయస్సార్సీపి టిడిపి మధ్య పోటీ కాస్త ఇప్పుడు వైసీపీ వర్సెస్ కాంగ్రెస్ గా మారిపోయింది. –కడప లోక్‌సభ బరిలో వైఎస్ షర్మిల –రాజమండ్రి (ఎంపీ)–గిడుగు రుద్రరాజు –కాకినాడ (ఎంపీ)–పల్లంరాజు –బాపట్ల (ఎంపీ)–జేడీ శీలం –కర్నూలు (ఎంపీ)–రాంపుల్లయ్య యాదవ్ శింగనమల (అసెంబ్లీ)– శైలజానాథ్ చింతలపూడి (అసెంబ్లీ)–ఎలిజా నందికొట్కూరు (అసెంబ్లీ)–ఆర్థర్

# హైలైట్స్

## తెలంగాణలో భానుడి భగభగలు..!

### రాబోయే 5 రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు..!



తెలంగాణలో ఎండలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మధ్యాహ్నం వరకే ఎండ 40 డిగ్రీలకు చేరుతున్నది. పగటి ఉష్ణోగ్రతలు ఇప్పటికే 44 డిగ్రీలకు చేరువయ్యాయి. అదే సమయంలో రాత్రి ఉష్ణోగ్రతలు సైతం పెరుగుతున్నాయి. ఫలితంగా జనం ఉక్కపోత, చెమటతో అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రాగల ఐదురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.ఈ నెల 5వ తేదీ వరకు వేడి, తేమ కారణంగా అసౌకర్యమైన వాతావరణం పలు జిల్లాల్లో ఏర్పడుతుందని తెలిపింది. నిర్మల్ జిల్లా వనల్‌పహాడ్, నర్సాపూర్(జీ) గ్రామాల్లో అత్యధికంగా 43.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది. జైనా (జగిత్యాల) 43.4, మాడుగులపల్లి (నల్గొండ) 43.4, నేలకొండపల్లి (ఖమ్మం) 43.3, లీలా (జోగులాంబ గద్వాల) 43.2, గుబ్బగుర్తి (ఖమ్మం) 43.1, మాటూరు (నల్గొండ) 43.1, పులిచెర్ల (నల్గొండ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వివరించింది.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్!

### డీఎస్సీ 2024 పరీక్షల తేదీలు విడుదల.



**ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పెంపు**

హైదరాబాద్, ఏప్రిల్ 2: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 11,062 ఉపాధ్యాయ కొలువుల భర్తీకి రేవంత్ సర్కార్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. తాజాగా విద్యాశాఖ డీఎస్సీ ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును పొడిగిస్తూ ప్రకటన వెలువరించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఆన్‌లైన్ అప్లికేషన్ల గడువు ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంచి. దీనిని జూన్ 20 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు జూన్ 20వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లైంది. దరఖాస్తు రుసుము రూ.1000 చొప్పున సమర్పించవల్సి ఉంటుంది. అలాగే విద్యాశాఖ డీఎస్సీ పరీక్ష తేదీలనూ కూడా ఖరారు చేసింది. సార్వత్రిక ఎన్నికల అనంతరం జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాక అధికారులు వెల్లడించారు.

## ఏపీలో ఐఏఎస్‌లపై వేటు.. కారణమిదే.?




అమరావతి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఏపీలో ఐఏఎస్ అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. ముగ్గురు కలెక్టర్లపై సీఈసీ మంగళవారం నాడు వేటు వేసింది.కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు, అనంతపురం కలెక్టర్ గౌతమి, తిరుపతి కలెక్టర్ లక్ష్మీ షా పై వేటు పడింది. ఈరోజు సాయంత్రం ఐదు గంటల్లోపు బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది. వీరి స్థానంలో వెంటనే ప్యానల్ పంపాలని కూడా ఆదేశించింది.చీఫ్ సెక్రటరీకి ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ముగ్గురు అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా అధికార పార్టీకి అనుకూలంగా పని చేస–్తున్నారని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈచర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులను విచారించి నివేదిక ఇవ్వాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నివేదిక మేరకు ఈ ముగ్గురు కలెక్టర్లను సీఈసీ బదిలీ చేసింది.

# ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



-మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

రామంతపూర్, ఏప్రిల్ 2( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ 287 పోలింగ్ బూత్ పరిధిలో లాభార్ధి సంపర్క్ యోజన రెండవ రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం కొరకు 25 వేల రూపాయలు పొందిన సముద్రాల శ్రీకాంత్ ని ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోనే భారతదేశం మరింత ప్రగతి సాధించి ప్రపంచంలోనే నెం వన్ స్థానానికి చేరుతుందనడంలో సందేహం లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి మరోసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీని చేయడానికి మద్దతు ఇవ్వాలన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగా గౌడ్ ,బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ బాబా నగర్ లో డ్రైనేజీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్న పట్టించుకోరా...?



- మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్

**మల్లాపూర్, ఏప్రిల్ 2( వాస్తవ తెలంగాణ ):**మల్లాపూర్ 5 వ డివిజన్ లోని బాబా నగర్ లో డ్రైనేజీ, రోడ్లు అస్తవ్యస్తం మారిందని మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్ ఆరోపించారు. మంగళవారం బాబా నగర్ కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. సమస్యలను మల్లాపూర్ కార్పోరేటర్ కు తెలియజేసేందుకు వెళ్తే వార్డు కార్యాలయం ఐదు రోజులుగా తాళం వేసి ఉందని పేర్కొన్నారు. సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గతంలో



అడుగుతే మీ తప్పు మీరే చేసుకున్నారని నిర్లక్ష్యం సమాధానం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కప్పర సాయి గౌడ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఫాసిఉద్దీన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మనోహర్, బాబా నగర్ వాసులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్



**ఉప్పల్, ఏప్రిల్ 2 ( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ లో సర్దార్ సర్వాయి పాపన్న 314 వర్ధంతిని పాపన్న సేన అధ్యక్షుడుపంజాల శ్రావణ్ గౌడ్, గజ్జల సత్యరాజు గౌడ్, భూత్పూర్ నవీన్ గౌడ్ , స్థానిక కుల సంఘాలు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవ సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నేర్ధం భాస్కర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ మత దుర్హంకారులైన కుతుబ్ షాహి లను, మొగల్ చక్రవర్తులను ఎదిరించిన తొలి తెలుగు జాతీయ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. 17వ శతాబ్దంలోనే అగ్రకుల, అగ్రవర్ణాల మతోన్మాదుల ఆధిపత్య దోపిడీ పీడనలను బహుజనులను కలుపుకొని ఎదిరించిన శూరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. రాజులకు, చక్రవర్తులకు దీటుగా సామాన్యుడు తలుచుకుంటే రాజ్యాధికారం చేపట్టగలడనే విశ్వాసాన్ని మూడున్నర శతాబ్దాల పూర్వమే నిరూపించిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేసారు. ప్రస్తుతం దేశంలో ఏలుబడిలో ఉన్న మతోన్మాద ఫ్యాసిస్టులను వ్యతిరేకించకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకని సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ఆయన ఆశయాలను తీసుకొని, బహుజనులందరినీ ఐక్యం చేసి, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత



నయవంచక పాలకులను తరిమికొట్టాల్సిన బాధ్యత కూడా మనందరి మీద ఉందని పిలుపునిచ్చారు. నయవంచక పాలకులను తరిమికొట్టే అవకాశం పార్లమెంటు ఎన్నికల రూపంలో మన ముందుకు



వచ్చిందని, దీన్ని ఉపయోగించుకోవాలని బహుజనులందరికి సూచించారు. ఈ కార్యక్రమం లో అంబటి జగదీష్ ముదిరాజ్, ఎడ్ల పరమేష్, పండ్ల కిషన్ గౌడ్, పల్సర్ సోమన్న గౌడ్, మొరిగాడి ఉపేందర్ గౌడ్, షామీర్ పేట్ ధర్మారెడ్డి, బలవంత్ చారి, సాయి గౌడ్, సుధాకర్, ఎక్కల దేవి నర్సింలు, అశోక్, మల్లం నరేష్ గౌడ్, ఉపేందర్, సకినాల ప్రసాద్, హమీద్, గిర్మాజీ శ్రీనివాస్ చారి, వక్రోజు శ్రీకాంత్ చారి, ఆలూరి రాజేష్ గౌడ్, నవీన్, వంగా రాజు గౌడ్, పాశం హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ డైరీని ఆవిష్కరించిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 2( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ ప్రెస్ క్లబ్ -2024 డైరీ ను ఆవిష్కరించిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఎన్నికల నిఘా వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ వి వి రావు , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకటరెడ్డి, టి యు డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి. బాలరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. వెంకట్రామ్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, ధూపాటి సురేష్ , పల్లా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు , మాదిరాజు సురేష్, ఏవి శ్రీధర్ రావు, పి. సాగర్, కోశాధికారి యాదగిరి, సంయుక్త కార్యదర్శి గుత్తి శేఖర్ , సహాయ కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో సేవాభావం పెంపొందించాలి: సయ్యద్ ఇమామ్









హైదరాబాద్, ఏప్రిల్ 2 ( వాస్తవ తెలంగాణ ): ప్రజల్లో సేవా భావం పెరిగి మానవతా విలువలు పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని హాజీ సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ అభిప్రాయపడ్డారు. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని గోల్కొండ, అమీర్పేట, షేక్ పేట, నాంపల్లి మోజంజాయి మార్కెట్ తదితర ప్రాంతాలలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రంజాన్ కిట్లను పేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో ప్రముఖ స్థానాలలో ఉన్న వ్యక్తులు పేద ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చారిటబుల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా, పేద ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. రానున్న కాలంలో తమ తండ్రి పేరు మీద ఉన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారుడు ఎం నరసయ్య, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సామాజిక కార్యకర్తలు రసూల్, మహమ్మద్ అబ్జల్, సలీం పాషా, జహురుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న

## అవినీతిని వెలికి తీసేందుకు కృషి చేయాలి: మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి





వాస్తవ తెలంగాణ న్యూస్ - మేడ్చల్ జిల్లా, ఏప్రిల్ 02 :జర్నలిస్టులు ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీసేందుకు కృషి చేయాలని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూ-ఐజేయూ), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏ.ఎస్.రావు నగర్ లోని డాక్టర్. హెూమీ.జే.బాబా హాలులో "ప్రజాస్వామ్యంలో ఎన్నికలు - ఓటు హక్కు" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ సదస్సుకు గౌరవ అతిథిగా తెలుగు రాష్ట్రాల ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ వి.వి.రావు, ఆత్మీయ అతిథిగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రామ్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.వి.రావు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జర్నలిస్టుల పాత్రపై ఆనాడే తెలిపారన్నారు. ప్రజా చైతన్యంకోసం పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ గొప్పవారేనన్నారు. అందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్యానికి మూల మైన స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. స్వాతంత్రం సిద్ధించి ఇన్ని సంవత్సరాలైనా ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపే ప్రక్రియ లేకపోవడం దారుణమన్నారు. మునుగోడులో ఓటుకు 5000, 10000 వెలు ఇచ్చారని, ఎలాంటి సమాజంలో ఎన్నికలు జరుగుతున్నాయో ఊహించుకుంటే భయమేస్తుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, అత్యధికంగా యువత ఉన్న దేశంలో ప్రజా చైతన్యం ఏమైపోయిందని ప్రశ్నించారు. ఈ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన ఓటరు చైతన్యం క్షేత్రస్థాయిలో పనిచేయడంలేదన్నారు. ప్రజాస్వామ్యం మనుగడలో ప్రజలని చైతన్యం చేసేంతవరకు జర్నలిజం ఏనాడు చనిపోదని, నిరంతరం ప్రజల్ని చైతన్యం చేస్తూ నిబద్ధతతో వార్తా కథనాలు రాసినప్పుడే నిజమైన జర్నలిజం మనగలుగుతుందన్నారు. ఈవీఎం మూలాలు, పోలింగ్ బూతులలో సమస్యలపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈవీఎమ్ లపై ఓటరుకు, అభ్యర్థికి నమ్మకం కలగాలని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇచ్చిన అమలు చేసిన హామీలు, యూటర్న్ తీసుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేది జర్నలిస్టులు మాత్రమే అన్నారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో అమెరికా కంటే ముందే భారతదేశం ప్రజలకు ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని అన్నివర్గాల ప్రజల నుండి అభిప్రాయం వస్తుందన్నారు. ఈనాడు ఎన్నికల్లో నిలబడాలంటే డబ్బైనా ఉండాలి లేదా బెదిరించడం రావాలనే చందంగా మారిందన్నారు. ఇది మారాలని నిజంగా ప్రజలకు సేవ చేసే వారే ఎన్నికల్లో పోటీ చేసే రోజులు రావాలన్నారు. విలేకరులపై, జర్నలిస్టులపై దాడులేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పొందుపరచపోయినా మీడియాది నాలుగో(ఫోర్త్ ఎస్టేట్) స్తంభమని అన్నారు. ఈ మీడియ రంగాన్ని మిగతా మూడు వ్యవస్థలతో కలిపి రాజ్యాంగంలో బంధించకూడదని అంబేద్కర్ అన్నారని తెలిపారు. సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్న, సమాజానికి సమాచారం అందించే వ్యక్తులే జర్నలిస్టులు అన్నారు. పత్రికకి కళ్ళు, చెవులు, విలేకరులన్నారు. ప్రజా ప్రయోజనాన్ని నెరవేర్చేది మీడియా అన్నారు. ఎన్నికల్లో ఖర్చుపై ఎన్నికల సంఘం విధించిన నిబంధనకు లోబడి ఎన్నికలు జరగడం లేదని అభ్యర్థులు ఎన్నికల్లో విజయం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు రాజకీయ అవినీతి అక్రమాలపై ఏదో ఒక రూపంలో వ్యక్తం చేయలేకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం చేకూరుతుందన్నారు. రాబోయే కాలంలో ఎన్నికల్లో పోటీ చేయాలంటే ధనవంతులు, డబ్బున్నవారే చేస్తారని ప్రజా సేవచేయాలనే మంచివారికి అవకాశం లేదని తెలిపారు. వాట్సాప్ 2019 ఎన్నికల్లో ఎక్కువ బాగం మిస్యూజ్ చేయడానికే



పనికి వచ్చిందన్నారు. ఇప్పుడు కొత్తగా ఏఐ వ్యవస్థ వచ్చిందన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ వల్ల కొంత కాలం తర్వాత మీడియా కార్యాలయాల్లో డెస్కులు ఉండవని, యాంకర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టులు ఉండరని తెలిపారు. మనం కూడా టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకు నడవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఎన్నికల్లో జరుగుతున్న అవినీతిని వెలికితీయాలని కోరారు. ప్రజలు, ఓటర్లు, విద్యావంతులు, ఉపాధ్యాయులు డబ్బులు తీసుకుని ఓటు వేయడం సిగ్గుచేటన్నారు.ఈ సందర్భంగా కె.విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమానికి ఆనాటి ఏపీయూడబ్ల్యూజే ఈనాటి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) దశాబ్దాలుగా పోరాడుతుందని తెలిపారు. నేడు పుట్టగొడుగుల్లా జర్నలిస్టు సంఘాలు పుట్టుకొస్తున్నా జర్నలిస్టుల కోసం పోరాడే విశ్వసనీయ సంఘం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మాత్రమేనన్నారు. జర్నలిస్టులకు, ఇళ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, అక్రిడిటేషన్ కార్డులు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కు దక్కుతుందన్నారు. ఒకప్పుడు తులసి వనంలో గంజాయి మొక్కల్లాగా అక్కడక్కడ నకిలీ జర్నలిస్టులు ఉండేవారని, ఇప్పుడు గంజాయిని తులసి మొక్కలలాగా జర్నలిస్టులు తయారయ్యారన్నారు. కలుపు మొక్కలనుఏరివేసి జర్నలిస్టు విలువలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీద బాలరాజు, దొంతుల వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ జిల్లా జర్నలిస్టులు త్వరలోనే శుభవార్త వినబోతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పట్టాలు, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని దీనిపై ఇప్పటికే మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి విన్నవించామన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఎన్నికల తర్వాత శుభవార్త వింటారని అధ్యక్ష కార్యదర్శులు జి బాలరాజ్ గౌడ్, డి . వెంకట్ రామ్ రెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల మీడియా డైరీని ఆవిష్కరించారు. నూతనంగా మీడియా అకాడమీ చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులు సత్కరించుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం సర్వసభ్య సమావేశం

ఆర్మూర్ ఏప్రిల్ 02, వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం సర్వసభ్య సమావేశాన్ని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని, ఆర్మూర్ డివిజన్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు దొండి నారాయణ, గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి,ప్రధాన కార్యదర్శి గంగాధర్,ట్రెజరర్ ఎం. సాయన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని,ఇందులో సీనియర్ సిటిజన్స్ పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేస్తారని,60 ఏళ్లు పైబడిన ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఇతరులు ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.



# పెద్దమ్మ దేవాలయానికి భూమి పూజ



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ మనోహరబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో పెద్ద చెరువు పక్కన నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మ తల్లి దేవాలయానికి ముదిరాజ్ సంఘం పెద్దలు,కులస్తులు , రాములు పంతులు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమా%శీ%లో పంజా బిక్షపతి , ఉసిరికపల్లి రాజు , బందారు సోములు, వెంకటేష్, బానురు మహేందర్, మండల నాయకులు , ముదిరాజ్ సంఘం నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, రుద్రప్ప ప్రధానోపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల విద్యాధికారి, ఈరోజు నిజాంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ళ రుద్రప్ప మార్చి 31 పదవి విరమణ పొందిన సందర్భంగా ఈరోజు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గజ్జాల రమేష్ ముఖ్యఅతిథిగా రుద్రప్ప సేవలను కొనియాడారు. సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. విశ్వ ఫౌండేషన్, అక్కల్ కోట శివపురి వారు తల్లిదండ్రులు లేని 5 మంది విద్యార్థులకు ₹15 వేల రూపాయల ఆర్థిక సహాయం,రాత సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.అంజయ్య, సి.ఎం.ఓ వెంకటేశం,ఏ.ఎం.వో అనురాధా,డిసిఇబి సెక్రెటరీ లింబాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పాఠశాల సిబ్బంది మరియు సీఆర్పీలు పాల్గొన్నారు. శ్రీ.డి.అంజయ్య, మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాలు

# అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఫేర్వెల్ పార్టీ వేడుకలలో పాల్గొన్న- బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా :





సదాశివపేట సికింద్రాబాద్ , ఓయూ పీజీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పీజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ సమావేశంలో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గము ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఒక లక్ష్య సాధన కోసం చేరి ఒక ఆయుధంలా తయారై సమాజానికి ఉపయోగపడతాడని కొనియాడుతూ ఆ ఘనత భారతదేశంలో ద్వితీయ స్థానంలో పేరుగాంచిన అంబేద్కర్ యూనివర్సిటీకి దక్కిందని అందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రొఫెసర్ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ యొక్క ఫేర్వెల్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన రాజేష్ గారికి, మోహన్ గారికి, కిరణ్ గారికి, అనంతలక్ష్మి గారికి,అనుపమ గారికి, మరియు కార్యక్రమానికి సహకరించిన తోటి విద్యార్థిని విద్యార్థులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క ఫేర్వెల్ పార్టీ వేడుకల్లో ప్రథమ, ద్వితీయ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తి మూర్తిమత్త్వ వికాసంలో యోగ మరియు ప్రాణాయామాలదే ప్రధాన పాత్ర



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలబగుర్, అంగడిపేట్ మరియు చింతలపల్లి లలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు తెలిపినారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు 4 ల ఆధ్వర్యంలో కలబగురు, అంగడిపేటలో ఉదయం యోగా కార్యక్రమం తో పాటు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ఎటువంటి రోగాలు సంభవించవని, పరిసరాలపై గ్రామస్తులలో అవగాహన కల్పించుటకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి శివాలయములో చెత్తాచెదారంను తొలగించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగు అధ్యాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ యోగా అనేది విద్యార్థులలో ఆత్మవిశ్వాసము, మూర్తిమత్వాలను పెంపొందిస్తుందని తెలిపినారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న బాలికల శీతాకాల శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్చెరువు డిగ్రీ కళాశాల వ్యాయామధ్యాపకురాలు డాక్టర్ అశ్విని మాట్లాడుతూ వ్యక్తి మూర్తివత్వ వికాసములో ప్రాణాయామము ,యోగ ఆసనాలు ప్రధాన పాత్ర వహిస్తాయని, యోగాలో ప్రపంచానికే భారతదేశం ఆది గురువు అని యోగా యొక్క ప్రాధాన్యత తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ వెంకటేశం డాక్టర్ పద్మజ పటాన్చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ అశ్విని అధ్యాపకులు దేవేందర్ అరుణ్ కుమార్ రాజశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తారా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో దత్తత గ్రహమాలలో అవగాహన కార్యక్రమాలు



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలబాగుర్, అంగడిపేట్ చింతలపల్లి గ్రామాలలో శీతాకాల శిబిరంలో భాగంగా నాలుగవ రోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రోగ్రామ్ అధికారులు తెలిపినారు తెలిపినారు. అంగడిపేటలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో అంటువ్యాధులు ప్రభుత్వ పథకాలు సాంఘిక దురాచారాలైన మద్యపానం ధూమపానం బాల కార్మిక వ్యవస్థ వంటి వాటిపై ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశం తెలిపినారు. అదేవిధంగా కలబగుర్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జరుగుతున్న శిబిరంలో రక్త దానము పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా బ్లడ్ బ్యాంకు లోని అధికారి విజయ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానముతో సమానమని ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు అయినా రక్తాన్ని దానం చేసి పదిమంది జీవితాలను కాపాడాలని తెలిపినారు ప్రజలలో రక్తదానం పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత య-ువతరానిదేనని ప్రధానంగా ఈ వేసవి కాలంలో రక్తం యొక్క ఆవశ్యకత చాలా ఉంటుందని ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేసి పదిమంది ప్రాణాలను కాపాడాలని తెలిపినారు. చింతలపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా ప్రాణాయామము మరియు మెడిటేషన్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పద్మజ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేందర్ రెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మానవ జీవితంలో మానసిక ప్రశాంతతకు , ఆత్మ నిగ్రహానికి మెడిటేషన్ మరియు ప్రాణాయామాలు చాలా తోడ్పడుతాయని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ప్రాణాయామాన్ని తప్పని సరిగా చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం ,డాక్టర్ పద్మజ అధ్యాపకులు రాజశేఖర్, దేవేందర్, అరుణ్ కుమార్ ముఖ్య అతిథులు విజయ్, శ్రీనివాస్ రెడ్డి ,సురేందర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఎన్సిసి సామాజిక దృక్పథాన్ని పెంపొందిస్తుంది



సదాశివపేట వార్తలు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాబీ తార ప్రభుత్వ కళాశాల ఏ సంగారెడ్డి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ టు' త్రీ. ఫోర్ ఆధ్వర్యంలో కలబగూర్. చింతలపల్లి మరియు అంగడిపేట గ్రామంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాలం శిబిరాలలో భాగంగా సమాధానం సామాజిక సమస్యలపై అవగాహన కల్పించుటకు ర్యాలీలను నిర్వహించుట జరిగింది కళాశాల ప్రిన్సిపాల్. డా కేస్ రత్న ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన తారా కళాశాల ఆంగ్ల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులలో ఇటువంటి శీతాకాలం శిబిరాలు సామాజిక నైపుణ్యాలు సహకార భావం సమాజంపై అవగాహన శ్రమ విలువను తెలుసుకోవడం వంటి వాటిని పెంపొందిస్తుంది వారిని సామాజిక పౌరులుగా ఎదుగుటకు తోడ్పడుతామని తెలిపారు ఆంగ్ల అధ్యాపకులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ ఈ ప్రత్యేకత శిబిరాలు వల్ల విద్యార్థులలో మూర్తి మత్వం స్థాయిని పెంపొందిస్తుందని కళాశాలను సమాజంతో అనుసంధానం చేస్తూ సామాజిక అభివృద్ధి ఈ ప్రత్యేకత శిబిరాలు తోడ్పడుతాయని తెలిపారు సమాధానం కార్యక్రమాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో పర్యావరణ పరిరక్షణ అవసరాన్నిపె ంపోందిసామని ఈ శిబిరాలు వాలంటీర్లలో విద్యతోపాటు సేవ ధృకృపదాన్ని పెంపొందిస్తామని తెలిపారు చింతలపల్లిలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని సందర్శించి ఎన్ఎస్ఎస్ శీతాకాలం ప్రత్యేక శిబిరాలు ప్రాధాన్యాతను వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి ఆంగ్ల అధ్యాపకులు ఏ విశ్వేశ్వర్ శర్మ. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు. డా. జగదీశ్వర్.డా. వెంకటేశం.డా. పద్మజ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి హనుమాన్ మందిరం హనుమాన్ నగర్ లో హనుమాన్ చాలీసా పారాయణం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వీరేందర్ : సంగారెడ్డి జిల్లా .సదాశివపేట పట్టణంలో. హనుమాన్ నగర్ లో హనుమాన్ చాలీసా శనివారం సాయంత్రం 6:30 చాలీసా పారాయణం ఉంటుంది హనుమాన్ చాలీసా కార్యక్రమం. ఊరిలో మరియు చుట్టుపక్క గ్రామాల్లో ప్రతి శనివారం మరియు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తే బాగుంటుంది ఇటి కార్యక్రమం మొదలు పెట్టాను భక్తులు మరియు సభ్యులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగజయం చేయవలసిందిగా మనము చేస్తున్నాను ఆలయ కమిటీ. అర్చకులు శివకోటి స్వామి పాల్గొంటున్నారు

# 3 కిలోల గంజాయిని పట్టుకున్న సైబరాబాద్ బాలానగర్ టీమ్




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :విశ్వసనీయ సమాచారం మేరకు %ూాు% బాలానగర్ టీమ్ జగద్గిరిగుట్ట %ూా% పరిధిలోని తులసీనగర్లో కట్టెబోయిన రమేష్ యాదవ్ అనే గంజాయి వ్యాపారిని పట్టుకుని రు. 75,000/-. విలువైన 03 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు విచారణలో కట్టెబోయిన రమేష్ భద్రాచలం నుండి హైదరాబాద్ వచ్చి ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్గా పనిచేస్తున్నాడు. గత 6 నెలల నుంచి వడపర్తి కిరణ్ ఏ సురేష్ (పాత నేరస్తుడు, గతంలో భద్రాచలంలో అరెస్టయ్యాడు) తో పరిచయం వలన గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. 3 రోజుల క్రితం అతను తన యాక్టివా బైక్ పై భద్రాచలం వెళ్లి (ఎన్నికల చెక్ పోస్టులు దారిగుండా) మిత్రుడైన వడపర్తి కిరణ్ ఏ సురేష్ %=/శీ% బద్రాచలం నుండి 3 కిలోల గంజాయిని అదే బైక్ పై తీసుకువచ్చాడు. కిరణ్ సూచన మేరకు జగద్గిరిగుట్టకు వచ్చి కూలీలకు విక్రయించ బోతున్న క్రమంలో దొరికుపోవడం జరిగింది. నిందితుల వివరాలు 1) కట్టెబోయిన రమేష్ యాదవ్ %ూ/శీ% వెంకన్న, వయస్సు 30, కులం యాదవ్, %ూఎిూఒ్ యశీఎ =/శీ% పర్వతపూర్ రోడ్, పీర్జాజిగూడ రోడ్, బోడుప్పల్, హైదరాబాద్, %చీ/శీ ఎ.చీశీ%. 9-5-169, ఆదర్శనగర్ కాలనీ, %ఝూ% రోడ్, బద్రాచలం, %ూ%. 2) వడపర్తి కిరణ్ ఏ సురేష్ %=/శీ% బద్రాచలం, (సరఫరాదారు-పరారీ) సీజర్లు 1). 03 కేజీల గంజాయి. విలువ రూ. 75,000/-
2) ఆక్టివా బైక్. %ూ 28 వీ% 6479 విలువ రూ.30,000./-
3) మొబైల్స్ - 1. విలువ రూ.10,000/-
మొత్తం విలువ రూ.1,15,000/- జగద్గిరిగుట్ట పోలీసులు కేస్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఇఫ్తార్ పార్టీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్ గౌడ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ లో, జామ మజీద్ మహమ్మదీయ మజీద్ కమిటీ సదర్ వారు, స్కైటన్ ఫంక్షన్ హాల్ లో, ఏర్పాటుచేసిన ఇఫ్తార్ పార్టీకి వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిదులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి మగ్రిబ్ కి నమాజ్ (ప్రత్యేక ప్రార్ధనలో)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ యొక్క ఇఫ్తార్ పార్టీలు స్నేహబాంధవ్యాలను దృఢపరు-స్తాయన్నారు, అన్నదమ్ముల వలె కలిసి ఉండడానికి దోహదపడతాయన్నారు. భావితరాల వారికి స్ఫూర్తినిస్తాయన్నారు. ఇఫ్తార్ పార్టీ అంటే, మనమందరం ఒకే చోట కలిసి ఉండే ఇంటి పార్టీ అని అన్నారు. రోజా సందర్భంగా ఇఫ్తార్ పార్టీకి విచ్చేసినటువంటి గాంధీనగర్, నందానగర్, వెంకట్రామిరెడ్డినగర్, నెహ్రు నగర్,బిజెఆర్ నగర్, గిరి నగర్, గురుమూర్తి నగర్, మారుతి నగర్, విజయనగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, జామ మస్జిద్ మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు మహమ్మద్ ఖాజామీయా, మహమ్మద్ సిరాజుద్దీన్, హమీద్ భాయ్, మహమ్మద్ పాషా, షేక్ బాబు మియా, తెలంగాణ గౌస్ బాయ్, అబ్దుల్ ఖాదర్,, గౌస్, జలీల్ ఖాన్,ఉస్మాన్, మొహమ్మద్ రఫీద్, మమ్మద్ నిజాం, మొహమ్మద్ రియాజ్, ఇర్ఫాన్, షాకీర్, మహమ్మద్ ఖాన్, నసీరుద్దీన్, సల్మాన్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ల ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధిలోని వెంకటరామిరెడ్డి నగర్ లో వెంకటరామిరెడ్డి కమ్యూనిటీ హాల్ లో రంజాన్ సందర్భంగా కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి జె ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ ఎం కృష్ణారెడ్డి, హన్ బ్లూ నేషనల్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, డి జె ఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, డి జె ఎఫ్ నేషనల్ సెక్రటరీ యూసుఫ్, కుత్బుల్లాపూర్ లోకల్ ఛానల్ యూనియన్ ప్రెసిడెంట్ దుర్గారావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎండి నిజాం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కాబట్టి కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ యాదిరెడ్డి, డి జె ఎఫ్ మహిళా ప్రెసిడెంట్ గీత, డి జె ఎఫ్ సిటీ చీప్ ఎడిటర్ నజ-రుద్దీన్, కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పర్వేజ్, జనరల్ సెక్రెటరీ శ్యామల వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు అజ్మత్ అలీ, అక్బర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# తారా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో దత్తత గ్రహమాలలో అవగాహన కార్యక్రమాలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలబాగుర్, అంగడిపేట్ చింతలపల్లి గ్రామాలలో శీతాకాల శిబిరంలో భాగంగా నాలుగవ రోజు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రోగ్రామ్ అధికారులు తెలిపినారు తెలిపినారు. అంగడిపేటలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో అంటువ్యాధులు ప్రభుత్వ పథకాలు సాంఘిక దురాచారాలైన మద్యపానం ధూమపానం బాల కార్మిక వ్యవస్థ వంటి వాటిపై ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకటేశం తెలిపినారు. అదేవిధంగా కలబగుర్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో జరుగుతున్న శిబిరంలో రక్త దానము పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా బ్లడ్ బ్యాంకు లోని అధికారి విజయ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానముతో సమానమని ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు అయినా రక్తాన్ని దానం చేసి పదిమంది జీవితాలను కాపాడాలని తెలిపినారు ప్రజలలో రక్తదానం పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత య-ువతరానిదేనని ప్రధానంగా ఈ వేసవి కాలంలో రక్తం యొక్క ఆవశ్యకత చాలా ఉంటుందని ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేసి పదిమంది ప్రాణాలను కాపాడాలని తెలిపినారు. చింతలపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా ప్రాణాయామము మరియు మెడిటేషన్ పై శిక్షణా



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పద్మజ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేందర్ రెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మానవ జీవితంలో మానసిక ప్రశాంతతకు , ఆత్మ నిగ్రహానికి మెడిటేషన్ మరియు ప్రాణాయామాలు చాలా తోడ్పడుతాయని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ప్రాణాయామాన్ని తప్పని సరిగా చేస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం ,డాక్టర్ పద్మజ అధ్యాపకులు రాజశేఖర్, దేవేందర్, అరుణ్ కుమార్ ముఖ్య అతిథులు విజయ్, శ్రీనివాస్ రెడ్డి ,సురేందర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్చార్జిగా మైనంపల్లి ఎంపిక అభినందనీయం శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) :మైనంపల్లి నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి నియోజకవర్గ నియమించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మైనంపల్లి హనుమంతరావు సేవా కార్యక్రమాలతో రాజకీయాలకు ప్రవేశించి పలుమార్లు శాసనసభ్యునిగా పనిచేసి ప్రత్యేకించి యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న నేత అని అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి కి ఎంపీ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. మైనంపల్లి నాయకత్వంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పథకాల హామీలతో ప్రజా ఆమోదం పొంది త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో 16 సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. అందులో అతిపెద్ద నియోజకవర్గమైన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి



నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీ రావడం ఖాయమని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవండి -కొండ్రెడ్డి పడారుపల్లిలో పాస్టర్స్ ప్రత్యేక సమావేశం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): రాష్ట్ర ప్రజల




సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం నెల్లూరు రూరల్ అండ్ యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పడారుపల్లిలోని ఏఐఎం క్రిస్టియన్ అసెంబ్లీ చర్చిలో పాస్టర్స్ అందరితో స్థానిక కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, క్లస్టర్-2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి తదితరుల ప్రోత్సాహంతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక సమావేశానికి నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సమావేశానికి హాజరైన పాస్టర్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో, ప్రత్యేక ప్రార్థనలతో మరోసారి రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలని కోరుకుంటున్నానని, అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగాను, నెల్లూరు పార్లమెంట్ నుండి ఎంపీగా విజయసాయిరెడ్డి తదిరులు మంచి ఘనవిజయం సాధించేందుకు ప్రభువైన ఏసుక్రీస్తు కృప వారందరికీ తోడై ఉండాలని మీ ద్వారా ఆ ప్రభువును ప్రార్థిస్తున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడిచి పేద ప్రజలను, అవ్వా తాతలను, వికలాంగులను, వితంతువులను అనేక శ్రమలకు గురి చేస్తున్నా నారా చంద్రబాబు నాయుడుకు రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి సూచించారు. సమావేశానికి విచ్చేసిన విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డిని పాస్టర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బెల్లంకొండ వెంకయ్య, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, పామూరు మస్తాన్ రెడ్డి యనమల మల్లికార్జునరెడ్డి, నెల్లూరు రూరల్ అండ్ యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.

# శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించిన "వికాస్ నాగండ్ల" రవీంద్ర భారతిలో ప్రశంసలతో మారుమోగిన రామగుండం ఎడ్యుకేషనిస్ట్ పేరులివిద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )శిఖర ఆర్ట్స్ నంది అవార్డు స్వీకరించినారు "వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ నాగండ్ల రవి కుమార్. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బంగారు నంది అవార్డు విశిష్ట అతిథి దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.రవీంద్ర భారతిలో రామగుండం ఎడ్యుకేషనిస్ట్ రవికుమార్ పేరు ప్రశంసలతో మారుమోగడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. విద్యా సేవకుడిగా, సమాజ సేవకుడిగా గుర్తింపు పొందిన రవి కుమార్ బంగారు నంది ప్రతిభా పురస్కార్ ఆవార్డుకు పూర్తి అర్హులు అని ప్రశంసించారు. విద్యపై మమకారానికి నిదర్శనమే పురస్కారం అందుకోవడం అని స్పష్టం చేశారు. నిత్యం పేద విద్యార్థుల కోసం ఆలోచన చేసే సాధారణ కుటుంబం నుండి ఈ స్థాయికి ఎదిగిన విద్యావేత్త రవికుమార్ తెలంగాణ జాతి గర్వించదగిన ఆణిముత్యం అని అన్నారు. చదువు సంస్కారంతో పాటు భవిష్యత్తును నిర్మిస్తుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి రవికుమార్ అని అభినందించారు. సేవలను గుర్తించి అవార్డులను, పురస్కారాలను అందిస్తున్న శిఖర ఆర్ట్స్ కార్యక్రమ డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ సేవలు ప్రశంసనీయమని తెలిపారు. జాతికి అంకితమైన సేవకులను ఘనంగా పురస్కరించుకోవడం శుభ పరిణామం అని, సమాజ పౌరుల యొక్క బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, జేకే భారవి (ప్రముఖ కథా రచయిత సినీ దర్శకులు), మౌనశ్రీ మల్లిక్ (ప్రముఖ సినీ కథా రచయిత), భవానీ రెడ్డి, కిరణ్ కుమార్, సుజాత, చక్రపాణి, శిఖర ఆర్ట్స్ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలకు మద్దతుగా కలివెలపాలెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస-ున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా కలివెలపాలెం గ్రామంలో వై-స్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గార్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కలివేలపాలెం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు వీర రాఘవరెడ్డి, రూరల్ ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, నెల్లూరు నగర కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, స్థానిక



నాయకులు కాలేషా, కరిముల్లా,చాన్ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ద్వారా ఫోటోగ్రాఫర్ కు పది వేల రూపాయలు -ఆర్థిక సహాయం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )గత మూడు నెలల క్రితం బైక్ పై వెళుతుండగా ప్రమాదవశా-త్తు చేయి విరిగి ఆసుపత్రిపాలై మంచాన పడిన ఫోటోగ్రాఫర్ %వీ.ఐ% షర్ఫుద్దీన్ కు తెలంగాణ రాష్ట్ర ఫోటో%డ% వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ద్వారా వచ్చినటువంటి ₹10000/-రూ-పాయల చెక్కును బాధిత %వీ.ఐ%. షర్ఫుద్దీన్ కు ఈరోజు స్థానిక లక్ష్మీ నగర్ లో పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్ అందజేశారు. ఇట్టి పదివేల చెక్కు ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు %వాఖ% హుస్సేన్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ కి, కోశాధికారి శైలేందర్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. బాధితుడు ఎండి షర్ఫుద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశ-ారు. ఇట్టి చెక్కు పంపిణీ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, సలహాదారులు ఎలగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగటి శ్రీధర్,



రామగిరి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, గాండ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి నామని గణేష్, రెడ్డి శ్యాం ప్రసాద్, ఎంబరి గంగాధర్,మండ సంతోష్ గౌడ్, దాసరపు శ్రీనివాస్, అసోసియేషన్ కార్యవర్గం గడమల్ల రఘు, మోర విక్రమ్, మీగల యాదగౌడ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాన్నగారికే మా మద్దత్తు అంటున్న రూరల్ ప్రజలు :ఆదాల హిమబిందు

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):37వ డివిజన్లో వైసీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఆదాలకు మద్దతుగా ఆయన కుమార్తె హిమబిందు ఎన్నికల ప్రచారం సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నెల్లూరు రూరల్ వైఎస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఆయన కుమార్తె ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు. ఇంటింటా ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రతి గడప వద్ద నిలుచున్న ప్రజలు మా ఓటు మీ నాన్నగారికి వేస్తామని బహిరంగంగా చెప్పడం గర్వంగా ఉందని అతి తక్కువ సమయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను రూ. 150 కోట్లతో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయడమే కారణంగా ప్రజలు తనకు బహిరంగంగా చెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఆదాల హిమబిందు వ్యాఖ్యానించారు. మీరు ప్రచారం చేసినా చేయకపోయినా మా ఓటు మీ నాన్నగారికే వేస్తామని ఆదాల ప్రభాకర్ రెడ్డిని మేము మంచి మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు తనకు చెప్పడం మహాఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు

నాన్నగారు తన రాజకీయ జీవితంలో ఏనాడు కూడా ప్రజలకు వాగ్దానం చేసిన మాటను తప్పిన సందర్భాలు లేవని ఆదాల హిమబిందు స్పష్టం చేశారు. మంచి చేసిన ఎమ్మెల్యేగా మీ గుండెల్లో స్థాయిలో నిలిచిపోయే అవకాశంను నాన్నగారికి ఇవ్వండని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈమేరకు ఆమె మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని 37వ డివిజన్లోని క్రాంతినగర్, రామ్ నగర్, మిలిటరీ కాలనీ ప్రాంతాలలో ఆ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు పాల్గొన్నారు. నాన్నగారు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంచి చేసిన ఎమ్మెల్యేగా మీ గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నదే జీవితాశయంగా పెట్టుకున్న రూరల్ వైఎస్సార్సీపీ అభ్యర్థి ఆదాల



ప్రభాకర్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని రూరల్ ప్రజలకు ఆదాల హిమబిందు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి దిశా నిర్దేశంలో రూరల్ నియోజకవర్గంలో చేపడుతున్న ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు ప్రజల ఆదరాభిమానాలు సొంతంచేసుకుని దూసుకుపోతున్నారు. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిమిత్తము డివిజన్ కు విచ్చేసిన తనకు ఎంత పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికి ఆదరణ చూపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆదాల హిమబిందు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మి సునంద, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ పాశం శ్రీనివాస్, జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ మాదా బాబు, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దారా వంశీ తదితరులతోపాటు స్థానిక డివిజన్ వైఎస్ఆర్ సీపీ నాయకులు లక్ష్మణ్ రావు , మేడికొండ రాజా ,అనీల్ ,బాబ్జి, మదన్, నాని, నికెల్ నవీన్ వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపటి నుండి నిరసన కార్యక్రమాలు ఎం ఆర్ పి ఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి కల్వల శరత్ మాదిగ



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో మల్లికార్జున కార్గే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ మాదిగలని మోసం చేసింది మాదిగలను జనాభా లెక్కలో లేకుండా చేస్తుంది కాంగ్రెస్.తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు, అందులో ఒక్క సీటు కూడ మాదిగలకు కేటాయించక పోవడం బాధాకరం కాంగ్రెస్ పార్టీ పూర్తిగ మాలల పార్టీ గ మారింది.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్కే తన మాల కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా మాలల చేతుల్లో బంది అయ్యాడు.మాదిగల జనాభా 75% ఉన్న ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను అణిచివేతకు గురి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ పాలనను ప్రోత్సహిస్తూ వస్తున్నాడు అందులో భాగంగానే పెద్దపల్లి సీటు గడ్డం బ్రదర్స్ కొడుకు వెంకటస్వామి వారసుడు గడ్డం వంశీ కి కేటాయించడం జరిగింది అదే సందర్భంలో నాగర్ కర్నూల్ సీటు బట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రి సోదరునికి మల్లు రవికి కేటాయించడం జరిగింది అదే సందర్భంలో వరంగల్ కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు టికెట్ కేటాయించడం జరిగింది మాలలను తలపైకి ఎత్తుకొని మాదిగలను కాళ్ళ కింద తొక్కుతున్నారు.ఒక కుటుంబానికి ఇప్పటికే రెండు ఎమ్మెల్యే పదవులు ఉన్నప్పటికీ మళ్ళీ అదే కుటుంబానికి ఎంపీ టికెట్ ఇచ్చింది.ఒకే ఇంట్లో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ అందులో ఉపముఖ్యమంత్రి ఉన్నప్పటికీ మళ్లీ ఎంపీ అదే కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఇప్పుడు కడియం శ్రీహరి ఎమ్మెల్యే వారి కూతురుకు ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగింది.ఇప్పటికే ఉపముఖ్యమంత్రి స్పీకర్ పదవి పార్టీ పదవుల్లో కీలక స్థానాలు మాలకి ఇచ్చి వారి మీద ఎనలేము ప్రేమ చాటుతున్నాడు.ఇప్పుడు ఎంపీ స్థానాలను కూడా ధారదత్తం చేస్తూ ఉన్నాడు.తరతరాలుగా మాల సామాజిక వర్గంలోని ఒకే కుటుంబ సేవలో కాంగ్రెస్ పులకరించిపోతుంది రానున్న ఎన్నికల్లో మాకు ప్రాతినిథ్యం లేని కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేస్తాం మాదిగల తిరుగుబాటు ఎలా ఉంటదో చూపిస్తాం.ఈ కార్యక్రమంలో మంతెన సామిల్ మాదిగ %మీఖా% రాష్ట్ర నాయకులు మంతిని చందు మాదిగ %మీఖా% జిల్లా అధ్యక్షులు మడిపల్లి దశరథం మాదిగ %మీఖా% ప్రధాన కార్యదర్శి జిల్లా బచ్చుల రజనీకాంత్, అధ్యక్షులు పొట్ల రమేష్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి కాసిపేట రాజయ్య, జిల్లా కార్యదర్శి కేసారం నరేష్, మంతెన చిరంజీవి చంద్రశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# రేపటి నుంచి పింఛన్లు పంపిణీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు బుధవారం మధ్యాహ్నం నుండి ఆరో తేదీ వరకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 12 సచివాలయాల వద్ద వేసవికాలం దృశ్య పేన్షన్ దారుల అవసరం నిమిత్తం షామీయాణాలు మంచినీటి వసతి కల్పిస్తామని ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు ఇప్పటికే 123 మంది సిబ్బందిని పింఛన్లు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు

# ఏపీలో ఆరుగురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ఎన్నికల సంఘం.

**ఏపీలో మే 13న ఎన్నికలు**
**రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు.**
**ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీని బదిలీ చేసిన ఈసీ.**
**ముగ్గురు జిల్లా ఎన్నికల అధికారులకు కూడా స్థానచలనం.**
**బదిలీ అయిన వారు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఆదేశం.**



అమరావతి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఏపీలో మరి కొన్ని వారాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. రాష్ట్రంలో ఆరుగురు ఐపీఎస్ అధికారులను, ముగ్గురు ఐఏఎస్ అధికారులను నేడు బదిలీ చేస్తూ, ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా, నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిలను, గుంటూరు రేంజి ఐజీ పాలరాజును బదిలీ చేసింది. కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి రాజబాబు, అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి గౌతమి, తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీషాను బదిలీ చేసింది. అంతేకాదు, బదిలీ అయిన వారు ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని ఈసీ ఆదేశించింది.

# మాట్లాడుతున్న ఆరోగ్యశాఖ విద్యాధికారి కె. వెంకటసుబ్బయ్య : వడదెబ్బ నివారణకు తక్షణ చర్యలు




ఉదయగిరి ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి : వడదెబ్బ నివారణకు తగు చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి విద్యాధికారి కే. వెంకటసుబ్బయ్య సూచించారు. మంగళవారం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భానుడి భగభగలు రోజురోజుకి ఎక్కువ ఉన్నందున అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని ఆశలకు తెలిపారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, చిన్నారులు, వృద్ధుల పట్ల తీసుకోవలసిన నివారణ చర్యలు గురించి ఆశాలకు వివరించారు. ఆశా కార్యకర్తలు అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోఉంచుకొని గ్రామాలలో వడదెబ్బ తగిలిన వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి, సిబ్బంది చెన్నయ్య, అంకమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థులను సమ్మేటివ్ 2 పరీక్షలకు సన్నద్ధం చేయాలి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శకనాలపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. విద్యాశాఖ అధికారి విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఈనెల ఏప్రిల్ 6 నుండి జరగబోయే సమ్మేటివ్ 2 పరీక్షలకు విద్యార్థులు అందరూ బాగా చదువుకొని సంసిద్ధంగా ఉండాలని అందరూ పరీక్షలకు బాగా చదివి మంచి మార్కులు వచ్చే విధంగా బాగా రాయాలని తెలియజేశారు. తదుపరి మధ్యాహ్నం ను పరిశీలిస్తూ విద్యార్థులను మన సొంత బిడ్డలుగా భావించి రుచి శుచి కరముగా ప్రతిరోజు మేను ప్రకారము భోజనం తయారు చేయవలందని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయులు కు తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి రత్నం మరియు ఉ



పాధ్యాయులు నరసింహులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ లేదు రాష్ట్రంలో తీవ్రంగా ఖండించిన ఉదయగిరి నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో స్థానిక పోలీస్ రక్షణ కార్యాలయంలో న్యాయవాదులకే రక్షణ లేకపోవడం జిల్లాలో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే న్యాయవాది ఎం రామ్ గోపాల్ రెడ్డి సబ్ అధికారులతో ఓ బాధితుడు కి న్యాయం కోసం వెళ్లగా స్థానిక ఎస్సై కలగచేసుకొని బాధితుడి కేస్ విషయం పక్కనపెట్టి ఎస్సై విశ్వనాథరెడ్డి న్యాయవాది ఎం రామ్ గోపాల్ రెడ్డి పై దాడికి పాల్పడ్డాడు. అంతేకాకుండా న్యాయవాది రాంగోపాల్ రెడ్డి తలపై గన్ పెట్టి బెదిరించటం దాడికి పాల్పడడం అలాగే ఎక్కువ మాట్లాడితే నిన్ను చంపేస్తానని అనడం జరిగిందని బాధ్యత న్యాయవాది రామ్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న న్యాయవాదులు మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని న్యాయవాదులు సంఘం జిల్లా ఎస్పీ దృష్టికి, కలెక్టర్ దృష్టికి మానవ హక్కుల సంఘం దృష్టికి, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు. జరిగిన ఘటనపై ఉదయగిరి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా రక్షణ కల్పించవలసిన రక్షణ అధికారి న్యాయవాది రాంగోపాల్ రెడ్డి పై దాడి చేయడం సభ్య సమాజానికి తీరని కలంకం. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ నాయకులకు తొత్తులుగా పనిచేస్తూ ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు కొంతమంది పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు పాల్పడిన అధికారిపై ప్రభుత్వం అలాగే ఎన్నికల సంఘం తీవ్రంగా పరిణగించి ఎస్సై పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలోని న్యాయవాదుల సంఘం ఈ ఘటన తీవ్రంగా పరిణగించి ఎస్సై పై చర్యలు తీసుకునే అంతవరకు తమ విధులు బహిష్కరిస్తున్నామని అన్నారు. గతంలో కూడా ఓ ఎస్ ఐ ఇటువంటి చర్యలకు పాల్పడడంతో ఆ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో అతనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలకు రక్షణగా ఉండాల్సినటువంటి రక్షణ అధికారి ఇలా ఓ పార్టీకి తొత్తుగా పని చేస్తూ న్యాయవాదులకే రక్షణ లేకపోవడం ఇంకా ప్రజలకు పోలీస్ అధికారులు ఏమి రక్షణ కల్పించగలరు అని అన్నారు. ఎస్సై విశ్వనాథరెడ్డి పై చర్యలు తీసుకునే అంతవరకు తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి బావుండ్లపల్లి బాలరాజు

రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు బావుండ్లపల్లి బాలరాజు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే ఐదు వేల కోట్లు కేటాయించి వృత్తి రక్షణలో భాగంగా సేఫ్టీ మోకులు ఇవ్వాలని ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల భూమి ప్రభుత్వము కేటాయించి ఈత మరియు తాటి చెట్లను పెంచాలని పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా చెల్లించాలని నూతన సభ్యత్వాలు నివ్వాలని గ్రామపంచాయతీలు వారిగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కునూరు మల్లేశం మండల నాయకులు సురివి హరిబాబు గీత పనివారాల నాయకులు బాలగోని మల్లయ్య మండల అధ్యక్షుడు గంగాపురం వెంకటయ్య న్యాయవాది కునూరు శ్రీనివాసు మునుకుంట్ల లేనిన్ కూనూరు



కృష్ణయ్య గంగపురం యాదయ్య నోముల వెంకటేశం వీరమల్ల లక్ష్మీనారాయణ బైరు రమేష్ కునూరు ఆంజనేయులుగుండు లింగయ్య బోయపల్లి రామలింగయ్య కునూరు సాయి బాలగోని నరసింహ ఎర్ర మహాలింగం బత్తిని రాజు గౌడగంగాపురం సైదులుసురవికృష్ణ పోలగోని నరసింహ అంతటి మల్లేశంగంగాపురం చిన్నయాదయ్య బత్తుల సత్తయ్య కల్లూరి మల్లేశం వీరమల్ల రామలింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి.. 6 గొర్రె పోతులు మృతి..

**కుక్కలను అరికట్టడంలో మండల,గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం**
**దిక్కుతోచని స్థితిలో గొర్రెల కాపరి.**
**80 వేల రూపాయల వరకు నష్టపోయామంటూ గొర్రెల కాపరి ఆవేదన.**
**విచ్చలవిడిగా పశువులపై కుక్కల దాడులు.**

తిరుమలయపాలెం న్యూస్: వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. గొర్రెల మందపై దాడి చేసి పలు గొర్రెపోతులను చంపేశాయి. ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల లోని చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు కాకరవాయి గ్రామానికి చెందిన పచ్చిపాల నాగయ్యకు చెందిన గొర్రెల మంద పై ఉదయం 9 గంటల సమయంలో కుక్కలు దాడి చేసాయి. ఈ ఘటన లో 6 గొర్రెపోతులు మృతి చెందాయని, మృతి చెందిన గొర్రెపోతుల విలువ 80 వేల రూపాయలకు పైగా ఉంటాయని,మరి కొన్ని గొర్రెపోతులు గాయాలు అయ్యాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.



బతుకుదెరువు కోసం అప్పుచేసి గొర్రెపోతులను కొనుక్కొని జీవనం సాగిస్తున్న తనకు మండల గ్రామ పంచాయతీ అధికారులు కుక్కలు అరికట్టడంలో విఫలం కావడం వల్లనే రోడ్డున పడ్డానని ప్రజలతో తన బాధను చెప్పుకుంటున్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యేలకు సంగంలో ఘన స్వాగతం

**అశేష జనవాహిని నడుమ భారీ బైక్ ర్యాలీ.**

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి, రాజ్యసభసభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి సంగం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. సంగం బస్టాండ్ కూడలి వద్దకు వారు చేరుకోగానే భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి, ఎంపీ విజయసాయిరెడ్డిలు అశేష జనవాహిని నడుమ యువత, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి సంగం బస్టాండ్ సెంటర్ మీదుగా పట్టణంలోకి వచ్చిన బైక్ ర్యాలీ కొండ మలుపు మీదుగా హైవేపై సాగి



ఆత్మకూరుకు చేరుకుంది. బైక్ ర్యాలీలో యువత, ప్రజాప్రతినిధులు పార్టీ జయహో నినాదాలతో హోరెత్తించారు. ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి అందరికి అభివాదం చేస్తూ మీ అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు అంటూ పేర్కొంటూ బైక్ ర్యాలీలో సాగారు.

# వైసీపీ విజయసాధన కై చర్చలు

సీతారామపురం, ఏప్రిల్ 2. వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ దిశగా వైఎస్సార్సీపీ విజయం సాధించాలని ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచించారు. వైసీపీ



అభ్యర్థుల విజయంపై చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి. అల్లూరు రాజు లతో దుత్తలూరు క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ల గెలుపుకు శాసక్తుల కష్టపడి వైఎస్సార్సీపీ కి భారీ మెజార్టీ వచ్చే దిశగా నాయకులు పనిచేయాలని నేతలు సూచించారు. సీతారామపురం మండలంలో గతంలో కంటే భారీ మెజార్టీ వచ్చేలా పనిచేయాలని మండల నేతలకు మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, దేవిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, యువ నాయకుడు పిడుగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల పనివేళల్లో మార్పు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల నిర్వహణ సమయాన్ని ప్రభుత్వం మార్పు చేసిందని సిడిపిఓ పచ్చవ లావణ్య సోమవారం తెలిపారు ఈ నెల నాలుగో తేదీ నుంచి మే 31వ తేదీ వరకుప్ మినీ మెయిన్ అంగన్వాడి కేంద్రాలను ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాలన్నారు వేసవి సెలవులు కార్యకర్తలకు మే ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆయాలకు మే 16 నుంచి మే 31 వరకు సెలవులు ఉంటాయన్నారు



# రావి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన మాజీ మంత్రి ఆనం





**గెలుపుకు కృషి చేస్తామని రావి కుటుంబ సభ్యులు భరోసా**

చేజర్ల ఏప్రిల్ 02 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)ఆత్మకూరు : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి అత్యంత భారీ మెజార్టీతో పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. మంగళవారం ఆయన చేజర్లకు విచ్చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు రావి లక్ష్మీ నర్సారెడ్డి రావి పెంచల రెడ్డి కుటుంబ సభ్యులను కలిశారు. కాగా ఆనం రామనారాయణ రెడ్డికి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా రావి కుటుంబ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అరాచకంగా ఉందని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగటం లేదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు నిరుద్యోగ యువకులకు ప్రజలు అందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ద్వారానే ప్రజలందరికీ మేలు జరుగుతుందని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు వికలాంగులు వితంతులకు పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తెలుగుదేశం పార్టీపై నిందలు వేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పింఛన్లు ప్రభుత్వ అధికారుల ద్వారా ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని సూచించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా సమైక్యంగా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న చేజర్ల మండలంలో భారీ మెజార్టీ తెచ్చేందుకు తెలుగుదేశం నాయకులందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఏఎస్ పేట తెలుగుదేశం పార్టీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు రావి కృష్ణారెడ్డి అరవ

# బహుజన యోధుడుకి నివాళి



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లేష్, ఈదులకంటి గణేష్, చింతల నరేందర్, కన్నెబోయిన యాదయ్య, మల్లేష్, వేముల సుధాకర్,శివారాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోము అనిల్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ టికెట్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నెల్లూరు జిల్లాలో ని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గకి శాసనసభ,అభ్యర్థిగా సోము అనిల్ కుమార్ రెడ్డి కి జాతీయ కాంగ్రెస్ అధిష్టానం , గుర్తించి మంచి సేవలు అందించినా వారి కి ప్రతి కార్యకర్తకి నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని దీనికి ఉదాహరణగా , మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి పార్టీకి మంచి సేవలు అందించిన, డాక్టర్ సోము అనిల్ కుమార్ రెడ్డి నీ, ఉదయగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడం మంచి పరిణామం అని కాంగ్రెస్ కార్యకర్తలు, సంతోషం వ్యక్తం చేస్తున్నారు



# శిర్గమళ్ళ కిషోర్ కి డాక్టరేట్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మునుగోడు మండలం కొరటికల్ గ్రామ వాసి శిర్గమళ్ళ క్షేత్రయ్య-భాగ్యమ్మ కుమారుడు శిర్గమళ్ళ కిషోర్ కు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖ లో "తెలంగాణ సాయుధ పోరాటం లో దళితుల పాత్ర - (1946-1951)" అనే అంశం పై విశ్రాంత ఆచార్యులు కె.రామకృష్ణ పర్యవేక్షణ లో చేసిన పరిశోధనకు గానూ ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ అందజేసింది. కిశోర్ 1నుండి 7వ తరగతి వరకు కోరకటికల్ ప్రాథమిక పాఠశాల లో, 8నుండి 10 జిల్లా పరిషత్ హై స్కూల్ మునుగోడు లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్ లో ఇంటర్, డిగ్రీ చేసి ఉస్మానియా యూనివర్సిటీ లో ఎం.ఏ చరిత్ర , పి హెచ్ డి పూర్తి చేశారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమం లో క్రియాశీల పాత్ర పోషించడంతో పాలు కేసులు కూడా ఎదుర్కొన్నారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల లో పాల్గొని పరిశోదన పత్రాలు సమర్పించారు. కిషోర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ సైన్స్ డీన్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున్ రావు, చరిత్ర శాఖ ఆచార్యులు లావణ్య, ఇందిర, రమేష్, బండి శ్రీనివాస్, స్నేహితులు ప్రభాకర్, కల్తీ వెంకన్న, లక్ష్మినారాయణ, రాము, కృష్ణయ్య తదితరులు శు

# అట్టహాసంగా అర్మూర్ డివిజన్ 5 వ మహాసభ




ఆర్మూర్ ఏప్రిల్ 2 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని మంగళవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) ఆర్మూర్ 5 వ డివిజన్ మహాసభ స్థానిక సివిఆర్ కాలేజీ లో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ధ్వంసం అయ్యాయి చేస్తుందని అన్నారు. కేంద్రం తీసుక వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య శాఖ కి మంత్రి నీ నియమించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీ రీయింబర్స్మెంట్ నీ సకలం లో విడుదల చేయాలని అన్నారు. ఈ మహాసభ లో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించామని భవిష్యత్తు లో ఉద్యమాలను నిర్వహిస్తాం అని అన్నారు. నూతన డివిజన్ కమిటీ 15 మంది తో ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జవహర్ సింగ్, సిద్దల నాగరాజు, ఉపాధ్యక్షులు ముత్యం, నటేష్, కిరణ్, అర్జున్, అజయ్, రమ్య, మమత , లావణ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిత్యం పోరాడే సిపియం అభ్యర్థి జహాంగీర్ ను గెలిపించండి. మేక అశోక్ రెడ్డి

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :పేద ప్రజల పక్షాన నిత్యం పోరాడే సిపియం పార్లమెంటు అభ్యర్థి యం.డి జహాంగీర్ ను ఆదరించి గెలిపించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సిపియం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చిన్న తనం నుండే రామన్నపేట ప్రాంతంలో విద్యార్థి సంఘం నుండి ఎదిగి ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శిగా అనేక గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేశాడు. అక్షర కళాయాత్ర ద్వారా అనేక మంది కి చదువును నేర్పించి గ్రామీణ కళాకారులను తయారు చేశాడు. ఇరవై ఐదు సంవత్సరాల వయసులోనే మునిపంపుల గ్రామానికి సర్పంచ్ గా గెలిచి మండలంలో ఆదర్శగ్రామంగా నిలిపి అభివృద్ధి చేశాడు. రామన్నపేట సిపియం డివిజన్ కార్యదర్శిగా ఈ ప్రాంతంలో ఇండ్లు లేని పేదలకు ఇడ్ల స్థలాలకోసం,కూలీ రేట్ల పెంపు కోసం ,సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా సిపియం ఆద్వర్యంలో పోరాటాలు నడిపాడు. దర్మారెడ్డి,పిలాయిపల్లి కాల్వల సాదన కోసం,మూసీ నది ప్రక్షాళన ,సమగ్ర అభివద్దికోసం అనేక సార్లు పాదయాత్రలు నిర్వహించి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాడు. ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజలే ప్రాణంగా ఉంటూ పేదల గొంతుకగా నిలిచే కమ్యూనిస్టు పార్టీకి సారద్యం వహిస్తూ భువనగిరి పార్లమెంటుకు సిపియం




అభ్యర్థిగా నిలబడుతున్న జహాంగీర్ ను రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేసి గలిపించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,మానవ విలువల్ని ధ్వంసం చేస్తున్న బిజెపిని ఓడించి కష్టజీవుల పక్షం నిలిచే సిపియం అభ్యర్థిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,యంపిపి నాగటి ఉపేందర్,మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్,గన్నెబోయిన విజయభాస్కర్,పిట్టల శ్రీనివాస్,పల్లె సత్యం,అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న వాసవి క్షేత్రం

(వాస్తవ తెలంగాణ ) పెడన:పెడన పట్టణంలో ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి మాత క్షేత్రాన్ని ఆర్య వైశ్యులు నిర్మించి 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ వాసవి క్షేత్రంలో ఏప్రిల్ 3,4,5 తేదీలలో మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్చి నెల 1974 సంవత్సరంలో వాసవి క్షేత్రం ప్రతిష్ట జరిగింది. అప్పటి ఆర్యవైశ్య సంఘ పెద్దలు కీర్తిశేషులు కొల్లిపర వెంకట పూర్ణ చందర్రావు, జూపూడి పూర్ణ పుల్లారావు, మామిడి నరసింహారావు తదితరులు శ్రీ వాసవి క్షేత్రం స్థలం కొనుగోలుకు కీలక పాత్ర పోషించారు. వాసవి క్షేత్రం నిర్మాణానికి ఆర్యవైశ్య సంఘ పెద్దలు కీర్తిశేషులు తమ్మన గంగయ్య, కొల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి మాధవరావు, జవాజి బ్రహ్మ శాస్త్రి,జల్లూరి సూర్యప్రకాశ్రావు, జల్లూరి మాధవరావు, కొల్లూరి రామచంద్రరావు, తదితర పెద్దల నేతృత్వంలో శ్రీ వాసవి అమ్మవారి ప్రధాన ఆలయం తో పాటు శ్రీ మహాగణపతి, నవగ్రహాలు, శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర



ఆలయం, , శ్రీ పద్మావతి అలివేలుమంగ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ హరిహర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయం, శ్రీ మహిషాసుర మర్దని, శ్రీ బాలా త్రిపుర సుందరి ఉపాలయములు నిర్మాణం జరిగింది. అప్పటి వాసవి క్షేత్రం నిర్మాణంలో ఒకరైన పెద్దలు కొల్లిపర వీర వెంకట కృష్ణాఆంజనేయ గుప్త నేటి తరానికి తగు సూచనలు సలహాలు ఇస్తుంటారు. వాసవి క్షేత్రంలో ప్రతి సంవత్సరం దసరా నవరాత్రులు, శాకంబరీ అలంకారం, వాసవి అమ్మవారి జయంతి, శ్రీ మహాగణపతి ఆలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా నవరాత్రులు నిర్వహిస్తారు కార్తీకమాసంలో కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు శ్రీ అయ్యప్ప స్వామి వారికి మండల పూజల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు పడిపూజ కార్యక్రమం ఆరు శనివారాలు అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవానీలకు సద్ది నిర్వహిస్తుంటారు. ధనుర్మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు భోగం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. శ్రీ అభయాంజనేయ స్వామి



ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలను, శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తామని డా. కొల్లూరి చిన్న తెలియజేశారు. పెడన శ్రీ వాసవి క్షేత్రంలో నిర్వహించే కార్యక్రమాలు కృష్ణాజిల్లాలోని శ్రీ వాసవి క్షేత్రాలన్నిటిలోనూ ప్రథమ స్థానంలో ఉండడం గమనార్హం. 1995 వ సంవత్సరంలో వాసవి క్షేత్రం, ఉపాలయముల ముఖమండపాలు షాపుల స్లాబ్ పూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి.1998 సంవత్సరంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి చిన్న శిథిలావస్థకు చేరుకున్న ముఖ మండపాలు, షాపుల స్లాబ్ అన్నియు తొలగించి మరల నూతన ముఖమండపాలు, షాపుల స్లాబ్ నిర్మించడమే కాక కొత్తగా ఎలక్ట్రికల్ సర్వీస్ పనులు చేయించి తొలిసారిగా శ్రీ వాసవి క్షేత్రం అభివృద్ధి పనులకు నాంది పలికారు. 2009 సంవత్సరంలో అప్పటి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూపూడి నారాయణరావు నేతృత్వంలో నిర్వహించిన చండీయాగం అంగరంగ వైభవంగా జరిగింది. 2019 సంవత్సరంలో తిరిగి మరల పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన డా. కొల్లూరి చిన్న 42 మందితో పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకొని శ్రీ వాసవి క్షేత్రం నిత్య దూప దీప నైవేద్యములకు, నిర్వహణకు మూల నిధి ఏర్పాటుకు శ్రీకారం చుట్టి కొంత శాశ్వత నిధిని ఏర్పాటు చేశారు. శ్రీ వాసవి క్షేత్రంలో కార్తీక మాసంలో కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.1974 సంవత్సరంలో నిర్మాణం జరిగి వాసవి మాత విగ్రహం ప్రతిష్టించిన శ్రీ వాసవి క్షేత్రం 50 సంవత్సరాలు (స్వర్ణోత్సవం) పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి క్షేత్రమునందు ఏప్రిల్ మూడు నాలుగు ఐదు తారీకులలో నిర్వహించే సంపూర్ణ మహా కుంభాభిషేకం పూజా కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో శ్రీ వాసవి క్షేత్రం నూతన రంగులతో, చలువ పందిళ్లతో, విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తబోతున్నది. పెడన పట్టణ, మండల, పరిసర ప్రాంత ఆర్యవైశ్యులతో పాటు భక్తులందరూ విరివిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచూ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న విజ్ఞప్తి చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలి

**పాపన్న యువసేన జాతీయ అధ్యక్షుడు,పంజాల జైహింద్ గౌడ్,కన్వీనర్ పరిటాల రవి గౌడ్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ : నిజమైన స్నేహానికి ప్రతిరూపం , యువతకు ఆదర్శం, మతసామరస్యానికి ప్రతీకైన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని బహుజన రాజ్యాన్ని స్థాపించాలని నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, పాపన్న యువసేన జాతీయ కన్వీనర్ పరిటాల రవి గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భువనగిరి కోట వద్ద జరిగిన సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్థంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ స్నేహితున్ని అప్పటి ఔరంగజేబు సైన్యం తీవ్రంగా కొడుతుంటే తాను వీరసైనికునిగా మారి నలుగురు ఔరంగజేబు సైనికులను హతమార్చాడని వారన్నారు.ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లి నాలుగువేల మంది యువకులను సమీకరించి పాపన్న గౌడ్ ప్రైవేటు సైన్యాన్ని తయారుచేసుకొని ఆనాటి అన్యాయాలను, అక్రమాలను ఎదిరించాడని వారన్నారు.ఒక ముస్లిం అమ్మాయి తనని ఇష్టపడుతుందని తెలుసుకొని,ఆ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకొని మతసామరస్యానికి ప్రతీకైనాడని, ఆమె సోదరుని సాయంతో భువనగిరి కోటను స్వాధీనం చేసుకుని ప్రజారంజకంగా పరిపాలించి చరిత్ర సృష్టించిచాడని, ఆతర్వాత గోల్కొండ కోట పై దండయాత్ర చేసి విజయం సాధించిన పాపన్న గౌడ్ బహుజన రాజ్యం జెండాను గోల్కొండ కోట పై ఎగురవేసాడని వారు తెలిపారు. గత పాలకులు సర్థార్ సర్వాయి పాపన్న చరిత్రను కనుమరుగు చేసారని,ఆ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించటానికి నేటి యువత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ వర్థంతి కార్యక్రమంలో భువనగిరి మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్, ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజ్, గోపరాజు వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న ఘన నివాళి- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేస్తామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరియు రాజశేఖర్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని పురస్కరించుకొని మల్కాజ్గిరి సంజయ్ నగర్ లో మల్కాజ్గిరి గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి శాసనసభ్యులు మరియు రాజశేఖర్ రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రామ యాదవులు గౌడ సంఘం నాయకులు బీసీ ఐక్య వేదిక నాయకులు టిఆర్ఎస్ నేతలు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం: సినీ నటుడు తల్వార్ సుమన్



ఎల్బీనగర్, ఏప్రిల్ 2, వాస్తవ తెలంగాణ న్యూస్:మానసిక ప్రశాంతతకు, శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని సినీ నటుడు తల్వార్ సుమన్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం యొద్ద గోజు రియు కరాటే విద్యార్థులు డి.హనస్వీ, బి.సాయి శరత్ దీప్ లకు సినీ నటుడు తల్వార్ సుమన్ బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తల్వార్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యొద్ద గోజు రియు కరాటే చైర్మన్ బి.రాజేశ్వర్, గ్రాండ్ మాస్టర్ జి.విఠల్, మాస్టర్ డి.రాము, కరాటే

# ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఫంక్షనల్ హాల్ నందు ఖమ్మం ముస్లిం యువత ఏర్పాటు చేసిన ఇఫ్తార్ మరియు విందుకు హాజరైన తుమ్మల రంజాన్ నెల ఉపవాసల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేసి అందరూ కలిసి ఈ ఉపవాస కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు ఇతర మైనారిటీ పెద్దలు... ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్ (జిహెచ్ఎంసి): అల్వాల్ సర్కిల్ 134 డివిజన్లో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఓల్డ్ అల్వాల్ లో నిర్వహించిన నేమూరి సాయిరాం గౌడ్.ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం ఫౌండర్ మరియు స్టేట్ ప్రెసిడెంట్ పల్లె లక్ష్మణరావు గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేమూరి సాయిరాం గౌడ్,రాజు గౌడ్,భాస్కర్ గౌడ్,మారుతి గౌడ్,సాయి చరణ్ గౌడ్,మల్లికార్జుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర

గూడూరు, వాస్తవ తెలంగాణ ) :చిల్ల కూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంగా వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర వైభవంగా ప్రారంభమైంది. జాతర సందర్భంగా మొదటి రోజు బంగారు చీరలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చినారు. భక్తులు వెయ్యికళ్ల కుండలతో ముక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర ప్రారంభం సందర్భంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 400 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గూడూరు డిఎస్పి సూర్యనారాయణ



రెడ్డి ఈవో నవీన్ కుమార్ ఆలయ సిబ్బంది సురేంద్ర తదితరులు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028